## ఎమ్మెల్యే కనకయ్యకు శుభాకాంక్షలు



ఎమ్మెల్యే కనకయ్యతో ముస్లిం మతపెద్దలు

టేకులపల్లి, డిసెంబర్ 10: టేకులపల్లిలోని బైతుల్లా మసీద్ మతపెద్దలు హనీఫ్, హాజీ, నయీం, ఖదీర్, టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు, సభ్యులు కబ్బాకుల రవి, కుంజ కృష్ణ, చాపల రమేశ్‌బాబు, కల్తీ భాస్కరరావు మంగళవారం కోయగూడెంలోని ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాసంలో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు.

## కొబ్బరి ఉత్పత్తులపై రైతుల అధ్యయనం



కొబ్బరి ఉత్పత్తులను పరిశీలిస్తున్న రైతుల బృందం

అశ్వారావుపేట, డిసెంబర్ 12: కొబ్బరి సాగు, కొబ్బరి అనుబంధ ఉత్పత్తులపై అధ్యయనం చేసేందుకు మండలానికి చెందిన రైతులు మంగళవారం తమిళనాడులో పర్యటించారు. పొల్లాచిలోని కొబ్బరి తోటలను పరిశీలించారు. అక్కడి కొబ్బరి బోర్డు అధికారులు వారికి కొబ్బరి చిప్స్, పాలు, పొడి, నీరా నిల్వపై అవగాహన కల్పించారు. పర్యటనలో కాయర్ బోర్డ్ ప్రాంతీయ మేనేజర్ టీవీ సాబ్, కొబ్బరి అనుబంధ ఉత్పత్తుల పరిశ్రమ ఎండీ కామరాజ్ ఉన్నారు.

## హనుమాన్ భక్తుల వన సమారాధన



అన్నసంతర్పణ చేస్తున్న నిర్వాహకులు

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 12: కార్తీకమాస చివరి మంగళవారం సందర్భంగా మంగళవారం పట్టణంలోని వీరాంజనేయసామి ఆలయంలో హనుమాన్ భక్తులు వన సమారాధన నిర్వహించారు. తొలుత స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వేడుకలకు వందలాది భక్తులు తరలివచ్చి స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఏర్పాట్లను ఆలయ కరమిటీ అధ్యక్షుడు భోగవల్లి రాంబా పర్యవేక్షించారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించండి



మాట్లాడుతున్న తహసీల్దార్ సాజియాసుల్తానా

చంద్రుగొండ, డిసెంబర్ 12: పద్దెనిమిదేండ్లు నిండిన యువతీ యువకులందరికీ ఓటు హక్కు కల్పించాలని తహసీల్దారు సాజియా సుల్తానా ఆదేశించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాయంలో మంగళవారం నిర్వహించిన బూత్‌లెవల్ అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటర్ జాబితాలో మృతిచెందిన వారిని తొలగించాలన్నారు. ఓటర్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం ఇవ్వాలన్నారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ ఎల్.ప్రసన్న, గిర్దావర్ అక్బర్ పాల్గొన్నారు.

### కుల మతాలకు అతీతంగా

# ఉర్సే షరీఫ్ ఉత్సవం



ఊరేగింపులో ఘోడా పంజా రథం

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 12: ఇల్లెందు పట్టణంలో మంగళవారం భక్తిశ్రద్ధలతో ఉర్సే షరీఫ్ ఉత్సవాలు జరిగాయి. నంబర్-2 బస్తీలోని హజరత్ ఖాసీం దుల్హా దర్గా నుంచి ప్రధాన వీధుల మీదుగా సత్యనారయణపురం నాగుల్‌మీరా మౌలాచాంద్ దర్గా వరకు జూలుస్ ప్రదర్శన, ఘోడా పంజా ఊరేగింపు సాగింది. నాగుల్‌మీరా నిషానీలు, గంధంతో పాటు ప్రత్యేక రథం వెంట వచ్చింది. కుల, మతాలకు అతీతంగా ప్రదర్శన జరిగింది. దారి పొడవునా అయ్యప్ప మాలధారులు గీతాలపన చేశారు. ఆదివాసీ కళాకారుల సంప్రదాయ నృత్యం,కేరళ కళాకారుల సింగారీ మేళవాద్య నృత్యం పట్టణవాసులను ఆకట్టుకున్నది. దర్గా మాలిక్ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో ఈ ఉత్సవాలు జరిగాయి. పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.



గిరిజనుల సంప్రదాయ నృత్యం

### పంట నష్టపోయిన రైతులకు

# పరిహారం అందించేందుకు కృషి చేస్తాం



పేరంటాల చెరువు గండిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

దమ్మపేట, డిసెంబర్ 12: పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన మండలవ్యాప్తంగా మిగ్‌జాం తుపానుకు దెబ్బతిన్న కల్వర్టులు, పంటలను పరిశీలించారు. దమ్మపేట పేరంటాల చెరువును పరిశీలించి తెగిపోయిన గండికి మరమ్మతులు చేయిస్తామని గ్రామస్తులకు మాట ఇచ్చారు. మల్కారంలో పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. అనంతరం వ్యవసాయ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పర్యటనలో నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్, కేదాసి వెంకటసత్యనారాయణ (కేవీ), జెట్టి వెంకటేశ్వరరావు, చామర్తి గోపిశాస్త్రి, ఎల్లిన రాఘవరావు, మారబోయిన హరిబాబు, చిన్నశెట్టి యుగంధర్, ఎల్లిన మధు, ఎర్రగొర్ల రాధాకృష్ణ, ఇరిగేషన్, వ్యవసాయ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఉన్నారు.

**విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తా..**

దమ్మపేట రూరల్, డిసెంబర్ 12: విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ హామీ ఇచ్చారు. మంగళవారం ఆయన్ను ఎన్పీడీసీఎల్-327 యూనియన్ అధ్యక్షుడు రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ శివరంజని మర్యాద పూర్వకంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఆర్టిజెన్స్, ఓఅండ్ఎం కార్మికుల సమస్యల పరిష్కారంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత భేటీ అయి సమస్యలపై చర్చిద్దామని సూచించారు.

**ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు..**

గండుగులపల్లిలోని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నివాసంలో మంగళవారం ఆయన్ను ఉపాధి హామీ పథక ఉద్యోగుల జేఈసీ చైర్మన్ వేముల సుధాకర్, సభ్యులు పట్నాయక్, రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతుల ఖాతాల్లో యాసంగి 'రైతుబంధు'

**పాత విధానంలోనే ఎకరానికి రూ.5 వేల సాయం**

**తొలిరోజు ఎకరాలోపు రైతుల ఖాతాల్లో జమ**

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 12: యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతుబంధు పథకం పంటల పెట్టుబడి సాయం రైతుల ఖాతాల్లో జమ అవుతోంది. మంగళవారం నుంచి ఈ ప్రక్రియ మొదలైంది. అయితే, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన తరహాలోనే ఈ సీజన్‌తకు రైతుబంధు సాయం అందజేస్తామని ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించింది. అందులో భాగంగానే తొలిరోజున ఎకరం లోపు భూమి కలిగిన పలువురు రైతులకు పంటల సాయాన్ని వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. అయితే ఎంతమంది రైతులకు ఎంత మేరకు సొమ్ము జమ అయిందనే వివరాలు నమోదు కాలేదు. ఇదే విషయంపై జిల్లా వ్యవసాయశాఖ అధికారులను వివరణ కోరగా.. రైతుబంధు నిధుల జమ వివరాలు అప్‌డేట్ కాలేదని సమాధానమిచ్చారు. కాగా, పలు మండలాల్లో మాత్రం ఎకరంలోపున్న కొందరు రైతుల ఖాతాల్లో రూ.2,500 చొప్పున జమ అయినట్లు తెలిసింది. ఈ సంవత్సరం యాసంగి సీజన్‌లో మొత్తం 3,42,799 మంది రైతులకు రూ.370.29 కోట్లు జమ చేయాల్సి ఉంది. పంటల పెట్టుబడి విడతల వారీగా అందజేస్తారో, లేదా మరే ఇతర పద్ధతి ద్వారా అమలు చేస్తారో అనే విషయం రెండు రోజుల్లో స్పష్టం వచ్చే అవకాశముంది.

# కమలేశ్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి

అశ్వారావుపేట, డిసెంబర్ 12: గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం కమలేశ్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. పట్టణంలోని పోస్టాఫీస్ ఎదుట మంగళవారం నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. టీఆర్సీఏ రేషనల్ ఫిక్సేషన్‌తోపాటు 36 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఉద్యోగులకు బెనిఫిట్స్ కల్పించాలన్నారు. గ్రూప్ ఇన్సురెన్స్ కవరేజీని రూ.5 లక్షలకు పెంచాలన్నారు. ధర్నాలో జీడీఎస్ ఉద్యోగులు లాల్ అహ్మద్, లోకేశ్, నవీన్ యాదవ్, సరియం జ్యోతి, బీపీఎంలు, ఏబీపీఎంలు పాల్గొన్నారు.

**చంద్రుగొండలో..**

చంద్రుగొండ, డిసెంబర్ 12: పోస్టల్‌శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఏఐజీడీఎస్ నేత ఎం.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. చంద్రుగొండ సబ్ పోస్టాఫీస్ ఎదుట మంగళవారం సంఘం నాయకులతో కలిసి నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులకూ వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగులపై టార్గెట్స్ భారం తగ్గించాలన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. నాయకులు వెంకటకృష్ణ, శ్రీనివాసరావు, గణేష్, హుస్సేన్, లక్ష్మీభారతి, బాలగణేశ్ పాల్గొన్నారు.

**టేకులపల్లిలో..**

టేకులపల్లి, డిసెంబర్ 12: టేకులపల్లి మండల కేంద్రంలోని పోస్టాఫీసు ఎదుట మంగళవారం గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు ధర్నా చేపట్టారు. తమ డిమాండ్లను నెరవేరుస్తామని కేంద్ర ప్రభుత్వం రెండుసార్లు ముందుకు వచ్చి మోసం చేసిందని మండిపడ్డారు. హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. డిమాండ్లను నెరవేర్చే వరకు నిరవధిక సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ధర్నాలో ఉద్యోగులు జానకీరాం, హాషీం, శ్రీను, ఎం.వెంకన్న, శ్రీరాములు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్‌పుస్తకాల పంపిణీ

ములకలపల్లి, డిసెంబర్ 12: తిమ్మంపేట ప్రాథమికోన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, ఎన్ఆర్ఐ మురళీకృష్ణారావు స్కూలు విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి సమకూర్చారు. మంగళవారం వాటిని హెచ్ఎం శంకర్, ఉపాధ్యాయులు విద్యార్థులకు అందించారు.



పుస్తకాలు అందజేస్తున్న హెచ్ఎం

### సారథినగర్ ఆర్‌యూబీని

# ఉపయోగంలోకి తేవాలి

**ఖమ్మం కలెక్టర్‌కు మంత్రి తుమ్మల ఆదేశం**

ఖమ్మం, డిసెంబర్ 12: ఖమ్మం నగరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న సారథినగర్ రైల్వే అండర్ బ్రిడ్జిని వెంటనే ఉపయోగంలోకి తేవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మ కలెక్టర్ వీపీ గౌతమ్‌ను మంగళవారం ఆదేశించారు. గతంలో తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నిర్మాణం పూర్తయిన సారథినగర్ రైల్వే అండర్ బ్రిడ్జి కొన్ని అనివార్య కారణాల వల్ల ఇప్పటికీ ప్రారంభం కాలేదు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన తుమ్మల తాను మళ్లీ గెలిస్తే సారథినగర్ ప్రాంత ప్రజలకు రైల్వే అండర్ బ్రిడ్జిని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఆయన ఈ ఎన్నికల్లో గెలిచి మంత్రి కావడంతో ఆ హామీ మేరకు దానిని వెంటనే ఉపయోగంలోకి తేవాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు.

### ఎమ్మెల్యేను కలిసిన

# కేటీపీఎస్ సీఈలు

పాల్వంచ, డిసెంబర్ 12: కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును కేటీపీఎస్ ఏడో దశ సీఈ పి.వెంకటేశ్వరరావు, కేటీపీఎస్ 5,6 దశల సీఈ ఎం.ప్రభాకర్‌రావు, ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ సీఈ శ్రీనివాసబాబు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో డీఈ ఎస్ఎన్ఎస్ శేఖర్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుక

అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 12: మల్లాయిగూడెం పంచాయతీ పరిధిలోని తాటినాగుల గుంపు సీయోన్ ప్రార్థన మందిరంలో మంగళవారం సెమీక్రిస్మస్ వేడుక జరిగింది. సర్పంచ్ నారం రాజశేఖర్, పాస్టర్లు సున్నం సీయోన్‌కుమార్, ప్రకాశరావు, ప్రభాకర్, జీజే నెహ్రూ, చంద్రం, రాజు, దేవాదాసు కేక్ కట్ చేశారు.